18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 22 నవంబర్ 2024 పేజీలు : 10

# పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని దామరిగిద్ద గ్రామ శివారులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. మిగతా 2లో

# త్వరలో ప్రతి ఇంటికి మహిళలకు 2500

- కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం
- డిసెంబర్ 9లోగా పనులు చేసిన పాత బకాయిలు విడుదల చేస్తాం
- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి
- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః నూతన సంవత్సరం నుండి ప్రతి ఇంటికి ప్రతి మహిళకు 2500 రూపాయలు అందిస్తామని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో సహకార సంఘం చైర్మన్ వై.సత్యనారాయణ రెడ్డి ఆధ్యక్షతన ఏర్పాటుచేసిన రైస్ మిల్ ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రములో ఇంత పెద్ద రైస్ మిల్లు నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ రైస్ మిల్ ఎంత కాలం ఉంటుందో అన్ని రోజులు చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పేరు కమిటీ సభ్యుల పేర్లు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్ని నెరవేర్చాలని అనుకుంటున్నాం మిగతా 3లో

### ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన

# ఏ ప్రభుత్వం మనగడ సాధించలేదు

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**





బొంరాస్‌పేట్, నవంబరు 21 (మేజర్‌న్యూస్): ఎద్దు ఏడ్చిన వ్యవసాయం..రైతు ఏడ్చిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం దుద్యాల మండలంలోని రోటిబండ తండా, లగచర్ల, పులిచర్ల కుంట తండాలో వామపక్ష పార్టీలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళలో పోలీసులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ విద్యుత్ సరఫరా ఆపేసి, సెల్‌ఫోన్ నెట్‌వర్క్ బంద్ చేసి మహిళలు, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. 2013 పార్లమెంట్‌లో ఆమోదం తెలిపిన చట్టం ప్రకారం రెండు పంటలు పండే భూములను రైతుల ఇష్టం లేకుండా లాక్కోవడం చట్టానికి విరుద్ధం అన్నారు. చట్టప్రకారం జన ఆవాసాలకు దూరంగా, పంటలు పండని, పనికి రాని, నిర్మానుష్య ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. రైతుల ఇష్టం లేకుండా భూములు ఎక్కడికి పోవని తెలిపారు. మిగతా 3లో

# బీసీల హక్కుల పరిరక్షణ కోసమే బీసీ కమిషన్ పని చేస్తుంది

**తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21) : బీసీల హక్కుల పరిరక్షణ కోసమే బీసీ కమిషన్ పని చేస్తుందని, సమాజంలో వెనకబడిన బలహీనవర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో తెలిస్తే వారికి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన స్థితిగతులు, వెనుకబాటుతనం, వారికి కల్పించాల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా వివిధ కుల సంఘాలు, వ్యక్తులు ,సంస్థలతో విజ్ఞాపనాలను స్వీకరించిన అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... మిగతా 2లో

# విధులు క్రమశిక్షణతో నిర్వహించాలి

**హైదరాబాద్ మల్టీజోన్ -2 ఐజి సత్యనారాయణ**



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః 3 లో

# బీజేఎంసీలో అధ్వాన్నంగా రోడ్ల దుస్థితి

- నిత్యం ఏదో ప్రమాదంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఫిర్యాదులు చేసినా చలించని అధికార యంత్రాంగం
- ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రోడ్లు అధ్వాన్నంగా మారినా పట్టించుకోవడంలో కార్పోరేషన్ అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. రోడ్ల దుస్థితిని వివరించి అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారులు చలించకపోవడం బాధకరమని మండిపడుతున్నారు. రోడ్లు సరిగా లేక స్థానికులు,ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటే తమకేం పట్టిందిలే తమకు నచ్చినప్పుడు పనులను చేపడుతామనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. మిగతా 2లో

# చెకుముఖి సైన్స్ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

## ★ముగింపుకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసిన ఎంఇఓ




మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహించారు. ఇర్విన్ జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పర్వతాలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో మాడ్గుల, ఇర్విన్, కొల్కులపల్లి, అవురుపల్లి, కలకొండ, నాగిల్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులతో పాటు మాడ్గుల సెయింట్ మేరీస్ ఉన్నతపాఠశాల, నవోదయ ఉన్నతపాఠశాల, బ్రాహ్మణపల్లి రెయిన్‌బో పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు చెందిన తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక కావడం జరిగిందని, అదేవిధంగా ప్రైవేట్ పాఠశాల నుండి మాడ్గుల సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినీ ముద్దం విశ్వజ్ఞతో పాటు మరో ఇద్దరు విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచి జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్, ఉపాధ్యాయులతో కలిసి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బ్రాహ్మణపల్లి రెయిన్‌బో పాఠశాల కరస్పాండెంట్ మంతాపురం జగన్ స్వంత నిధులతో సమకూర్చిన బహుమతులు, మెమొంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభచూపిన విద్యార్థులు ఈనెల 28న జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు సుదర్శన్, బాల్ నారాయణ, టిఎస్ యూటిఎఫ్ మాడ్గుల మండల అధ్యక్షులు ఎం. దేవయ్య, సెయింట్ మేరీస్ కరస్పాండెంట్ బిజు థామస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రామకృష్ణ, రవీందర్, జగన్, నాగార్జున, రేఖ, యాదయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు : మంత్రి శ్రీధర్ బాబు

★రఘువంశీ ఏరోస్పెస్ యూనిట్ తయారీ కేంద్రానికి శంకుస్థాపన

★మామిడిపల్లి హార్డ్ వేర్ పార్క్‌లో వేలాదిమందికి ఉద్యోగాలు: కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 21):గత దశాబ్దన్నర కాలంలో ఏరోస్పేస్ లో అపారమైన అవకాశాలు వచ్చాయని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆకాశమే హద్దుగా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు డిఫెన్స్, వైమానిక రంగాల్లో ఎదిగేందుకు అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి గ్రామంలోని హార్డ్ వేర్ పార్క్ లో రఘువంశీ ఏరోస్పేస్ తయారీ యూనిట్ కేంద్రానికి గురువారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు నియోజకవర్గ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గంలో హార్డ్ వేర్ పార్క్, ప్యాబ్ సిటీ, ఫోర్త్ సిటీ అనేక అంతర్జాతీయ కంపెనీలు ఉన్నాయని, అందువల్ల స్థానిక యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు.కంపెలకు తగినట్లు స్కిల్స్ డెవలప్మెంట్ చేసుకోవాలని సూచించారు లక్ష్మారెడ్డి.రఘువంశీ ఏరోస్పేస్ ను 20 ఏళ్ల క్రితం 10 మంది ఉద్యోగులతో తన తండ్రి ప్రారంభించారని.నేడు 2000 మందికి ఉపాధి కల్పించే సంస్థగా ఎదగటం గర్వంగా ఉందని ఛైర్మన్ రఘువంశీ అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ ఐఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి, ఏరోస్పేస్, డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్, డిఆర్ డిఓ శాస్త్రవేత్త యు రాజబాబు, భారత్ బయోటిక్ సిఐఐ ఈడి ఛైర్మన్ సాయి ప్రసాద్ సహా కంపెల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల పరిరక్షణ కోసమే బీసీ కమిషన్ పని చేస్తుంది

***మొదటిపేజీ తరువాయి...*** రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల పరిస్థితులను తెలుసుకొని వారి హక్కుల రక్షణ కోసం కృషి చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ బహిరంగ విచారణలు నిర్వహిస్తున్నదని, ఇప్పటివరకు 7 విచారణలు పూర్తి చేయగా, ఇది 8 వ దని అన్నారు. ఈ నెల 26 వరకు కమిషన్ బహిరంగ విచారణలు ఆయా జిల్లాల్లో కొనసాగుతాయని చెప్పారు.

బీసీ హక్కుల పరిరక్షణ కోసం బీసీ కమిషన్ పనిచేస్తుందని, బిసి కమిషన్ ఈ విషయంలో ముక్కుసూటిగా వ్యవహరిస్తుందని, బీసీలపై ఎక్కడైనా దాడులు జరిగినట్లయితే చర్య తీసుకునెందుకైనా బీసీ కమిషన్ వెనకాడదని తెలిపారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుల సర్వే చారిత్రాత్మక నిర్ణయం అని, దీనివల్ల రాష్ట్రంలో జనాభాలో బి సి లు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేలో కోటి 15 లక్షల పైచిలుకు కుటుంబాలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించడం జరిగిందని, ఇందులో 87,000 మంది ఎన్యుమరేటర్లు ఇప్పటివరకు ఇండ్లకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తున్నారని, సమగ్ర కుటుంబ సర్వే వివరాలు పూర్తిగా పబ్లిక్ డొమైన్ లో

లో పెట్టడం జరుగుతుందని చెప్పారు. అయితే ఈ సర్వేపై కొందరు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని, సమాజంలో వెనుకబడి, బలహీనంగా ఉన్న వారు ఎంత మందో తెలిస్తే మంచి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. సమాజంలో బలహీనంగా ఉన్న వారి అభివృద్ధి కోరుకునే వారికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70% సర్వే పూర్తయిందని, రంగారెడ్డి జిల్లాలో 79.6%, మేడ్చల్ మల్కాజ్ గిరి 65.3%, వికారాబాద్ 74.5% సర్వే పూర్తి చేయడం పట్ల ఆయన అభినందించారు. అదేవిధంగా రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాలో సైతం సర్వే బాగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లాల యంత్రంగాలను అభినందించారు.

గురువారం నిర్వహించిన బహిరంగ విచారణ సందర్భంగా విశ్వకర్మ ,బ్రాహ్మణ, పూసల, రజక, కుమ్మర, కమ్మరి ,ఉప్పర అన్ని కుల సంఘాలు, ఇతర సంఘాల వారు వచ్చి వారి బాధలను, వారి కోరికలను విన్నవించుకున్నారని అన్నారు. ఈ బహిరంగ చర్చలో 72 పిటిషన్లు అందాయని తెలిపారు. రెండు సంవత్సరాల తొమ్మిది నెలల కాల పరిమితిలో బీసీ కమిషన్ బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. బీసీలకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పించాలని, క్రిమిలేయర్ తొలగించాలని, ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, కుమ్మరులకు చెరువు మట్టిని ఉచితంగా ఇవ్వాలని, ముదిరాజులు, కుమ్మరి, బట్రాజ్ తదితర కులాలను బీసీ డీ నుండి ఏ కి మార్చాలని, రజకులను ఎస్సీలుగా గుర్తించాలని, పిచ్చకుంట్లను పూర్తిగా ఆ పేరు పిలవడం మానేసి వంశ రాజ్ గా మాత్రమే పిలవాలని విజ్ఞాపనలు వచ్చాయని వాటన్నిటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, బిసి కమిషన్ పై ఎలాంటి అపనమ్మకం అవసరం లేదని ఆయన తెలిపారు. ఉదయం బహిరంగ విచారణ ప్రారంభానికి ముందు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ బీసీ కమిషన్ బహిరంగ విచారణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి మెడికల్ పాయింట్, రిజిస్ట్రేషన్ సెంటర్, అఫిడవిట్ ఏర్పాటు చేయడంతో పాటు, జిరాక్స్ ,అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. తన స్వాగతోపన్యాసం లో బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరగరాదన్నదే బీసీ కమిషన్ బాధ్యతని, ఈ బాధ్యత నెరవేర్చడానికి తాము ఎంతైనా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు సమగ్ర కుటుంబ సర్వే పట్ల ఉన్న అపోహలను విడనాడి ఎన్యుమరేటర్లు అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. బీసీలలో ప్రస్తుతం చైతన్యం పెరిగిందని, సమాజంలో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి మంచి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని ,దీంతో బీసీలకు మేలు చేసేందుకు అవకాశం ఉందని, ఈ విషయంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీలు మాట్లాడారు.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్, డి ఆర్ డి ఓ శ్రీలత, రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ అధికారులు,వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# సర్దార్ నగర్ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 21 ) : షాబాద్ మండల కేంద్రంలోని సర్దార్ నగర్ గ్రామంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ%ొ% రైతులు రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోఅమ్ముకోవాలని,ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణా రెడ్డి ,ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు,రైతులు, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

***మొదటిపేజీ తరువాయి...*** దళారులకు పత్తి అమ్మి మోసపోతున్న రైతుల ఇబ్బందులను గుర్తించి రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తుందన్నారు. సీసీఐ ద్వారా రైతు నుంచి కొనుగోలు చేసిన పత్తికి మద్దతు ధర క్వింటాలు రూ.7,521 అందిస్తుందన్నారు. ప్రతి రైతు దగ్గర నుంచి పత్తి కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే శ్రీ శ్రీనివాస కాటన్ ఇండస్ట్రీ యజమాని రమేష్‌కుమార్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, తెలంగాణ పంచాయతీ చాంబర్ అధ్యక్షులు చింపుల సత్యానారాయణరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మున్నూర్ జనార్దన్, నరేందర్, మల్లేష్, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్లు పైండ్ల మధుసూదన్‌రెడ్డి, నాయకులు నడిమోళ్ల శంకర్, ప్రభాకర్, మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్, మార్కెట్‌కమిటీ కార్యదర్శి మహేందర్, సీసీఐ రాజివ్, సిబ్బంది వీరాచారి తదితరులు ఉన్నారు.



# బీజేఎంసీలో అధ్వాన్నంగా రోడ్ల దుస్థితి

***మొదటిపేజీ తరువాయి...*** ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటేనే ప్రజలు నరకయాతనను అనుభవిస్తున్నారని అధికారులు తెలుపుతున్నారు. కార్పొరేషన్ పరిధిలోని కేకే నగర్ ఫేస్ 1 నుంచి ఫీల్ గూడ హోమ్స్, నార్సింగికి వెళ్లే ప్రధాన రోడ్డు దుస్థితి అధ్వాన్నంగా మారిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని గతంలో పలు పత్రికలలో వార్తా క థనాలు ప్రచురితం చేసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా కనీసం కంటి తుడుపు చర్యలు కూడా చేపట్టకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డు సమస్య తీవ్రమై ప్రజలు ప్రమాదాల భారీన పడితే కానీ అధికారులు స్పందించరా అంటూ ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు నిత్యం ఏదో ప్రమాదానికి గురువుతున్నట్లు స్థానికులు వివరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఫోటో 01 : అధ్వాన్నంగా మారిన రోడ్డు దృశ్యం

# విధులు క్రమశిక్షణతో నిర్వహించాలి

### హైదరాబాద్ మల్టీజోన్ -2 ఐజి సత్యనారాయణ

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః సమాజం మొత్తాన్ని తమ కుటుంబమేనని భావించి క్రమశిక్షణతోవిధులు నిర్వర్తించాలని హైద్రాబాద్ మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ కొత్తగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లకు సూచించారు. గురువారం వికారాబాద్ లోని పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఊటీగా పేరు పొందిన వికారాబాద్ లోని శిక్షణ కేంద్రంలో విజయవంతంగా ప్రాథమిక శిక్షణ ముగించుకొన్న 271 మంది కానిస్టేబుళ్లకు హార్ధిక శుభాకాంక్షలని, పోలీస్ డిపార్ట్మెంట్లోకి స్వాగత మన్నారు. శిక్షణలో పాల్గొన్న 271 మంది అభ్యర్థులలో అందరు కూడా అన్ని పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యారని చెప్పారు. ఎంతో కష్టపడి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, డిటిసి ప్రిన్సిపాల్ మురళీధర్, వైస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఇండోర్, ఔట్ డోర్ ఫ్యాకల్టీ సభ్యులు విజయవంతగా ట్రైనింగ్ నిర్వహించారన్నారు. విధులను చాలా చక్కగా, రాజ్యాంగ బద్దంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ప్రజలకు సేవ చేయాలని, ప్రజల శాంతి భద్రతల కొరకు పని చేయాలన్నారు. అన్ని అంశాలలో పూర్తిగా శిక్షణ పొంది శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలు జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థనే పోలీసు డిపార్ట్మెంట్ అని తెలిపారు. నేటి కాలంలో ప్రజలకు పోలీస్ వ్యవస్థ పరోక్షంగాను, ప్రత్యేక్షంగాను సహాయం చేస్తుందన్నారు. పోలీస్ లేని సమాజాన్ని ఊహించలే మని. సమాజంలో నేరస్థులను, క్రిమినల్స్, రౌడీస్, సస్పెక్ట్స్‌లను అదుపులో పెట్టడానికి పోలీస్ డిపార్ట్మెంట్ చాలా అవసరమన్నారు. ఎన్నో రకాలైన ఛాలెంజ్లను తట్టుకొనే విధంగా, సున్నితంగా, కఠినంగా, క్రమశిక్షణతో ఉండే విధంగా ఈ తొమ్మిది నెలల ట్రైనింగ్ లో నేర్పడం జరిగిందన్నారు. విధులు నిర్వహించేటప్పుడు సహనం, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, దైర్యంతో విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యతని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హైద్రాబాద్ మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ

సమాజం మొత్తాన్ని మన కుటుంబంగా భావించాలని, ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుందని, కావున ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాలా ముఖ్యమన్నారు. తొమ్మిది నెలల శిక్షణలో పోలీసు పరిపాలన, డాక్యుమెంటేషన్, వ్యక్తిత్వ వికాసం, లా- ఆర్డర్, ఇంటెలిజెన్స్, అంతర్గత భద్రత, క్రిమినల్ చట్టం బిఎన్ఎస్ - బిఎన్ఎస్ఎస్, ఎస్ఎల్ఎల్, నేరం, విచారణ, ఫోరెన్సిక్ సైన్స్, ఫోరెన్సిక్ మెడిసిన్. అదేవిధంగా అవుట్‌డోర్స్ ఫిజికల్ ట్రైనింగ్, స్క్వాడ్ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, టియర్ గ్యాస్, మాబ్ ఆపరేషన్లు, వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, ట్రాఫిక్ డ్రిల్, ఫస్ట్ ఎయిడ్,డ్రిల్, ఇండోర్, అవుట్ డోర్ అన్ని అంశాలను క్రమపద్ధతిలో నేర్చుకొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్, జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిటిసి డీఎస్పీ విజయ్ కుమార్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఎఒ జోతిర్మని, ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇండోర్, ఔట్ డోర్ ఫ్యాకల్టీ, ట్రైనీ కానిస్టేబుల్లు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన ఏ ప్రభుత్వం మనగడ సాధించలేదు



**మొదటిపేజీ తరువాయి...**

కొడంగల్ ప్రాంతంలో 1156 ఎకరాల సీలింగ్ భూములు ఉన్నాయని, ఆ భూముల్లో ఇండస్ట్రీ కారిడార్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు అండగా ఎర్రజెండా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతులు చేస్తున్న ఉద్యమానికి రాజకీయ రంగు పులుమడం తగదన్నారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు వస్తాయని, ఇప్పటికీ రెండు పంటలు పండే ప్రాంతంగా ఉందన్నారు. ఈ నీళ్లు రైతులకా, మందుల ఫ్యాక్టరీలకా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సేచ్ఛ లేదని చెప్పి 6 గ్యారంటీలతో పాటు ఏడవ గ్యారంటీగా స్వేచ్ఛ కలిగిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని ఆరోపించారు. హైడ్రా, మూసీ విషయంలో ప్రతిపక్షాలను, ప్రజలను ఎవరిని అడగలేదు, గ్రూప్-1 పరీక్ష విషంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ధర్నాలు చేస్తుంటే ప్రజాస్వామ్యం ఎక్కడికి పోయిందన్నారు. దామగుండం విషయంలో 12 లక్షల చెట్లను నరికే విషయంలో ఎవరితో చర్చించకుండా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారన్నారు. వీటితో పాటు లగచర్లలో కూడా ఫ్యాక్టరీ గురించి ఎవరితో చర్చించకపోవడం భావ్యం కాదన్నారు. ఇప్పటికైనా ఈ నాలుగు సంవత్సరాల్లో ప్రజలకు వచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలన్నారు. ప్రజల మాట వినండి, సంక్షేమంతో పరిపాలించాలన్నారు. ఇప్పటికైనా గిరిజనులు, పేదల బతుకులు బుగ్గిపాలు చేయరాదన్నారు. ఈ గ్రామాల చుట్టు పోలీసులు తాము ఇక్కడికి వస్తుంటే అడుగడుగున పహార కాస్తున్నా దాటుకుంటూ వచ్చామన్నారు. ఇవి ఉగ్రవాద, నక్సలైట్ ప్రాంతాల అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఫార్మా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన అమాయక రైతులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ ప్రాణాలు పోయినా పర్లేదు కానీ భూములు ఇచ్చేది లేదన్నారు. తావు ఇడిస్తే, చావు వస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు పశ్య పద్మ, గోవర్ధన్, ఆకుల పాపయ్య, రమక్క, జానకి రామయ్య,వనం సుధాకర్, రాజా రమేశ్, నర్సింహారావు, విజయలక్ష్మి పండిత్, జీ.సురేశ్‌కుమార్, ప్రసాద్, పద్మ, గీత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో ప్రతి ఇంటికి మహిళలకు 2500

**మొదటిపేజీ తరువాయి...**

ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షేమంలో ఉందని గత ప్రభుత్వం చేసిన అప్పుకు వడ్డీ కట్టేందుకే సరిపోతుంది అని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన ఆదాయం సరిపోతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో మహిళలకు సంబంధించి 2500 రూపాయలు ప్రతి ఇంటికి ప్రతి మహిళకు అందిస్తామన్నారు. ఇదే కాక షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం కూడా అందిస్తామన్నారు. వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు.వికారాబాద్ నియోజకవర్గంలోని కోట్పల్లి ప్రాజెక్ట్ సర్పంచ్ పల్లి నందిగా సర్పన్పల్లి తదితర ప్రాజెక్టులలో పర్యటకులు ఎక్కువగా వస్తుంటారు వాటిని అభివృద్ధి చేస్తే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయి అని చెప్పారు. అనంతగిరి కొండలను 300 కోట్లతో అభివృద్ధి చేస్తామని మన ప్రాంతానికి పర్యటకులు మరింతగా వచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అప్పుడే నిరుద్యోగులకు ఉద్యోగాలు లబిస్తాయని అప్పుడు వారి కుటుంబాలు బాగుపడతాయని చెప్పారు. దారుర్ మండల కేంద్రములో త్రాగునీటి ప్లాంట్ ను ప్రారంబించారు. అనంతరం మార్కెట్ యార్డులో వరి కొనుగోలు కేంద్రాంను ప్రారంబించారు.రైతులు పండించిన పంటలను రైతులు దలార్ల బారిన పడకుండా తమకు ఎక్కడ ధర ఎక్కువగా ఎక్కడ ఉంటే అక్కడ విక్రయించుకోవచ్చని రైతులకు సూచించారు.కొనుగోలు కేంద్రాలలో సన్న రకం పడ్లకు ప్రభుత్వం క్వింటాలకు 500 రూపాయలు చెల్లిస్తుందని చెప్పారు. రైతులు వడ్లను కోనుగోలు కేంద్రానికి తేచ్చే సమయం లో తెమ శాతం పరిరక్షించి తీసుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి,వైస్ చైర్మన్ లింగంపల్లి అశోక్ ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్,మాజీ జెడ్పీటిసి పట్లోళ్ల రాములు,రాజు నాయక్ మాజీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, రాంరెడ్డి,బోయిని అంజయ్య ఎయంసి డైరెక్టర్ అమర్ పటేల్,ఎయం సిసి డైరెక్టర్లు పి ఎ సి యస్ డైరెక్టర్లు అయా కార్యలయాల సిబ్బంది వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

56 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సాజిదా బెగం డిప్యూటీ తహసీల్దార్ విజేందర్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## మోటర్ క్యాబ్ సబ్సిడీ నిలిపివేత

### పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః టాక్సీ మరియు మోటార్ క్యాబ్ సబ్సిడీలను నిలిపివేస్తున్నట్లు పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిశ్రమ ల శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న టీ-ప్రైడ్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, అంగవైకల్య లబ్ధిదారులకు టాక్సీ మరియు మోటార్ క్యాబ్ కొరకు అందిస్తున్న రాయితీ ని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డిసెంబర్ 1వ తేదీ నుండి కొనుగోలు చేసే వాహనములకు రాయితీని నిలిపివేయన్నట్లు ఆయన తెలిపారు.

## గ్రూప్-2 మైనారిటీ అభ్యర్థులకు ఉచిత మాక్ టెస్టుల నిర్వహణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పారసీయుల వంటి మైనారిటీ యువతకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సి) నిర్వహించనున్న గ్రూప్-2 సర్వీసెస్ పరీక్ష సన్నాహకంగా రెండు ఉచిత ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహించనుంది. ఈ టెస్టులకు దరఖాస్తులు నవంబర్ 29, లోపు సమర్పించవలసిందిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె. వీణ తెలియజేశారు. మాక్ టెస్టుల తేదీలు: డిసెంబర్ 2, 3, 9, మరియు 10. పరీక్ష సమయం: ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు. దరఖాస్తు సమర్పణ చిరునామా: 1. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ - కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్, 3వ అంతస్తు, జామియా నిజామియా కాంప్లెక్స్, గన్ ఫౌండ్రీ, అబిడ్స్, హైదరాబాద్. 2. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9492037940, 9000168256. ఈ అవకాశాన్ని గ్రూప్-2 పరీక్షలకు దరఖాస్తు చేసిన మైనారిటీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ సంక్షేమ శాఖ సూచించింది.

## ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్‌లో నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః జిల్లా విద్యాశాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్లో స్పౌజ్ కేటగిరీకి చెందిన 11 మంది ఉపాధ్యాయులు నిబంధనలకు విరుద్ధంగా తమకు అనుకూలమైన ఖాళీ పోస్టులను ఎంచుకున్నారు. వీరు తమ స్పౌట్‌కు సమీపంలోని ఖాళీ పోస్టులను ఎంపిక చేసుకోకుండా, ఇతర ప్రాంతాల్లో ఉన్న ఖాళీలను వెకెన్సీల నియమాలకు విరుద్ధంగా ఎంచుకున్నట్లు గుర్తించారు. క్రమశిక్షణ చర్యలు: ఈ ఘటనపై సంబంధిత ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలలో భాగంగా చార్జ్ షీట్లు జారీ చేశారు.

**హైకోర్టు విచారణ:** ఇరువురు ఉపాధ్యాయులు (వై. రామేశ్వర్ మరియు అనిల్ కుమార్) రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి స్టే ఉత్తర్వులు పొందారు. స్టే ఎత్తివేయడానికి జిల్లా విద్యాశాఖ వెకేట్ పిటిషన్ హైకోర్టులో సమర్పించినట్లు వెల్లడించారు.

**శాఖా పరమైన చర్యలు:** రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి, స్పౌజ్ క్యాటగిరీని దుర్వినియోగం చేసిన వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతున్నది. ఉపాధ్యాయ సంఘాల నిరసన: ఈ ఘటనపై నిరసనగా ఈ నెల 21న, ధర్నా కార్యక్రమం చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు నిర్ణయించాయి. అయితే, పరిస్థితులను గమనించి తాత్కాలికంగా ఆ కార్యక్రమాన్ని నిలిపివేశాయి. జిల్లా విద్యాశాఖ ఈ అంశంపై మరింత సమాచారం మరియు తదుపరి చర్యలను త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

## ఇదేందయ్యా తుడుం గణేష్ కథనంపై స్పందించిన కమిషనర్

**- బుధవారం ఉదయం నాల్గవ వార్డులో పర్యటించి వివరాలు సేకరించిన కమిషనర్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 21) :

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని నాల్గవ వార్డులో ఈ నెల 19న ప్రచురితమైన 'ఇదేందయ్యా తుడుం గణేష్' అనే కథనంపై స్పందించిన మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి సదరు నాల్గవ వార్డులో బుధవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో పర్యటించి చిరు వ్యాపారుల నుంచి వివరాలు సేకరించగా మున్సిపల్ సిబ్బందికి, స్థానిక కౌన్సిలర్‌కు ఎలాంటి మామూళ్లు చెల్లించడం లేదని తెలిపినట్లు మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్ బట్టు నాగిరెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# సైన్స్ ప్రతిభ పరీక్షలను వినియోగించుకుని శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలి

- మండల విద్యాధికారి హెచ్.నర్సింహ
- మండల స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 21): విద్యార్థులు ప్రతిభ పరీక్షలను వినియోగించుకుని శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలని మండల విద్యాధికారి హెచ్.నర్సింహ అన్నారు. టీఎస్‌యుటీఎఫ్,జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా గురువారం మండలంలోని నోబుల్ హైస్కూల్‌లో మండల అధ్యక్షులు రవి అధ్యక్షతన 8,9,10 తరగతులకు నిర్వహించిన మండల స్థాయి చెక్‌ముకి సైన్స్ ప్రతిభ పోటీలకు విద్యాధికారి ముఖ్య అతిథిగా మండల స్థాయి ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నందుకు టీఎస్‌యుటీఎస్ ని అభినందించారు. విద్యార్థులు గెలుపోటములుతో సంబంధం లేకుండా ప్రతిభ పరీక్షలలో పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్నప్పటి నుండి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలన్నారు. టీఎస్‌యుటీఎఫ్ అధ్యక్షులు రవి మాట్లాడుతూ... ప్రాతినిధ్య పోరాట కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీయడానికి జన విజ్ఞాన వేదిక ద్వారా చెక్‌ముకి సైన్స్ సంబురాలను నిర్వహిస్తున్నామని తెలపారు. నవంబర్ 7 పాఠశాల స్థాయిలో, నవంబర్ 21 మండల స్థాయిలో నిర్వహించామని, ఈ నెల 28 న జిల్లా స్థాయిలో



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల విద్యాధికారి నర్సింహ,కందుకూరు ఉన్నత పాఠశాల బాలురు,బాలికల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, కవిత, టీఎస్‌యుటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రవి,జె.బుగ్గరాములు,నోబుల్ స్కూల్ కరస్పాండెంట్ బైరు కొండల్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ పరీక్షలలో 20 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ పాఠశాల విద్యార్థులు వి.అభిరామ్, కె.చరణ్, కె.నవ్య, పులిమామిడి పాఠశాల విద్యార్థులు శ్రీచందన, దీక్షిత,ఆర్.చందన, మోడల్ స్కూల్ విగ్నేష్,ప్రభాస్, వి.హర్షలు నోబుల్ హైస్కూల్ ఈ.ధనుష్, సీహెచ్, శ్రీశాంత్,డి.జగదీష్ లు నవంబర్ 28 జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి

## ఎన్‌పీఆర్‌డీ అధ్యక్షుడు అశన్నగారి భుజంగరెడ్డి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 21): ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు పెన్షన్లు పెంచాలని ఎన్‌పీఆర్‌డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశన్నగారి భుజంగరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోని వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని ఎందుకు నెరవేర్చడం లేదని ఆయన ప్రశ్నించారు. పెన్షన్‌ల పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్దిదారులు, కొత్త పెన్షన్ల కోసం 28.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆయా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాక్ పోస్టులను గుర్తించి, ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ఈనెల 20 నుండి డిసెంబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. పెన్షన్ల పెంపుకోసం డిసెంబర్ 9న ఛలో హైదరబాద్ కార్ర్యకమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, మహ్మద్ గౌస్, శ్రీను, రహీం, పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం

- కళాశాల భవన నిర్మాణానికి తుమ్మల నర్సింలు చేతుల మీదుగా రూ. 51వేల విరాళం అందజేత
- విరాళదాతను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు
- జనవరి 26 నాటికి ప్రభుత్వ కళాశాల భవన స్లాబ్ నిర్మాణం పూర్తి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): శిథిలావస్థకు చేరిన షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన పునఃనిర్మాణం జనవరి 26 కల్లా స్లాబ్ పూర్తవుతుందని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కళాశాల పునఃనిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు పూర్వవిద్యార్థులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల పునఃనిర్మాణానికి తుమ్మల నర్సింహులు, ఆయన కుమారుడు వినయ్ కుమార్‌యాదవ్ చేతుల మీదుగా 51 వేల రూపాయలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డిల సమక్షంలో విరాళం నగదు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషి అభినందనీయమని తుమ్మల నర్సింహులు కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కళాశాల భవన నిర్మాణం కొరకు స్వచ్ఛందంగా దాతలు విరాళాలు అందజేయడం శుభసూచకమని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించి వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు కృషి చేసేందుకు తనతో పాటు కలిసి వస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు ఎంతో బాగుండాలని విద్యాపరంగా నియోజకవర్గంలో మన ప్రాంతానికి చెందిన కళాశాల ఆదర్శనీయంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కళాశాలలో చదువుకున్న మాజీ విద్యార్థులు, ఈ ప్రాంత ప్రజలు నాయకులు వ్యాపారవేత్తలు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని వారందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. జనవరి 26 కల్లా కళాశాల నూతన భవన స్లాబ్ నిర్మాణం పూర్తి అవుతుందని వీర్లపల్లి వివరించారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తుమ్మల నరసింహులు ఆయన కుమారుడు వినయ్ కుమార్‌ను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహ్మాయాదవ్, స్థానిక నాయకులు యాదయ్య, దంగు శ్రీనివాస్ యాదవ్, బాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, మహమ్మద్ అలీ ఖాన్, బాబర్, చెంది తిరుపతిరెడ్డి, అగనూరు విశ్వం, రఘు, బాలరాజు గౌడ్, వీరేశం, జగదీశప్ప, అగనూరు బస్వం, ముబారక్ అలీ ఖాన్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లిలో ఘనంగా ముదిరాజ్ ఆవిర్భావ దినోత్సవం

## – జెండాను ఆవిష్కరించిన ప్రముఖులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 21) : ముదిరాజ్‌ల సంక్షేమమే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని వట్టినాగులపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మొద్దు ధర్మపురి ముదిరాజ్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్ లు వెల్లడించారు. గురువారం వారి ఆధ్వర్యంలో తెలంగాణ మహాసభ ముదిరాజ్ ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం తరపున జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లందరూ ఏక తాటిపైకి వచ్చి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిగురు బాల్‌రాజ్ ముదిరాజ్, బుడాల గండయ్య ముదిరాజ్, సోమయల రాజు ముదిరాజ్, సోమయాల విఠల్ ముదిరాజ్, చిగురు రాజు ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, బీ.కృష్ణ ముదిరాజ్, జీ.నర్సింహ్మ ముదిరాజ్, జీ.గిరి ముదిరాజ్, ఎం.సాయిరాం ముదిరాజ్, బీ.అరవింద్ ముదిరాజ్, ఎం.దేవేందర్ ముదిరాజ్, ఎస్.ఆర్య ముదిరాజ్, మొద్దు రాకేష్ ముదిరాజ్, ఎస్.లడ్డు ముదిరాజ్, పీ.రాము ముదిరాజ్, ఎస్.కిరణ్ ముదిరాజ్, ఎం.పవన్ ముదిరాజ్, కొండకల శేఖర్ ముదిరాజ్, పీ.బాల ముదిరాజ్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద్ హోమ్స్‌కి అడ్డు ఏది...

- ఇష్టానుసారంగా నిర్మాణాలు...
- జాడ లేదని నీటీపారుదల, రెవిన్యూ అధికారులు






మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 21): మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ పూప్పాలగూడలో ఆనంద్‌హోమ్స్ భారీ నిర్మాణాలు వెలుస్తున్నా హెచ్‌ఎమ్‌డిఎ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు ది సిటిజన్ కౌన్సిల్ వారు మట్లాడుతూ పాత ఇటుకలు మరియు బండ గట్టులు ఈ సరస్సుకు సంబంధించి పుల్ ట్యాంక్ లెవల్ మరియు బఫర్ జోన్‌ను స్పష్టంగా చూపిస్తున్నాయని, జిఓఎంఎస్ 168 ఎం ఎ మరియు యుడి తేది 7.04.2012 ప్రకారం సరస్సుల బపర్ జోన్ ఎప్‌టిఎల్ నుండి కనీసం 30 మీటర్ల దూరంలో ఉండాలన్నారు. అయితే నెక్నాంపూర్ చిన్న చెరువుకు సంబంధించిన ఎప్‌టిఎల్ నుండి కేవలం 20 అడుగుల దూరంలోనే కంచె ఏర్పాటు చేయడం జరుగుతుండటం ఆశ్చర్యకరం అని అన్నారు. ఈ మధ్యనే డిప్యూటి ముఖ్యమంత్రి మాట్లాడుతూ నెక్నాంపూర్ చిన్న చెరువు యొక్క ఎప్‌టిఎల్ మరియు బఫర్ జోన్ పరిరక్షణ గురంచి స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అయినా కూడా ఇలా జరుగుతుండడం విచారం అని అన్నారు. పలువురు మాట్లాడుతూ అక్రమ రికార్డుల ప్రకారం ఎప్‌టిఎల్ గుర్తించడానికి పసుపురాళ్లను ఏర్పాటచేయాలని, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నావారిపై కఠిన చర్యలు తీసుకొవాలని కొరుతున్నారు.

# మాలమహానాడు ఆధ్వర్యంలో డిసెంబర్1న మాలల సింహగర్జన

★నందిగామలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన మాలమహానాడు సంఘ నాయకులు



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 21):ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు డిసెంబర్1న హైద్రాబాద్‌లో మాలల సింహగర్జన సభ నిర్వహించనున్నట్లు నందిగామ మాల మహానాడు నాయకులు ఏకుల వెంకటయ్య, దార లింగంలు తెలిపారు. హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం నిర్వహించనున్న సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. ఈ మేరకు మాలల సింహగర్జన సభకు సంబంధించి రూపొందించిన ప్రచార వాల్‌పోస్టర్‌ను గురువారం స్థానిక అంబేద్కర్ కాలనీలో మాలమహానాడు నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ బుచ్చన్న జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రభయ్య, కో కన్వీనర్లు రామకృష్ణ, జనార్ధన్, అర్జున్ కుమార్, నర్సింహులు, రామచంద్రయ్య, మహేష్, యాదయ్య, జంగయ్య, సాయి ప్రేమ్, ప్రభయ్య, ఏకుల జంగయ్య, అంజయ్య, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలి



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): పెన్షన్ పెంపు కోసం ఎన్‌పిఆర్‌డి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దోమ మండలపరిధిలో ని కొండాయిపల్లి , బడెం పల్లి, గుముడల్ గ్రామపంచాయతీ సెక్రెటరీకి జిల్లాఅధ్యక్షులు జె.దశరథ్ తో కలిసిమెమోరరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దశరథ్ గ్రామ కమిటీ అధ్యకుడు మొగులయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అమలు చేయాలనిఎన్ పిఆర్‌డి ఆధ్వర్యంలో నవంబర్ 20 నుంచి డిసెంబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా దశల వారిగా ఆందోళన నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరి నుండి పెంచిన పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి 12 నెలల గడుస్తున్నా పింఛన్ కోసం 44,49,767 మంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. కొత్తగా దరఖాస్తు చేసిన24.84 లక్షల మందికి ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదు. 2014 రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17 ను విడుదల చేసింది. దీన్ని వెంటనే రద్దు చేయాలి. 2015 కంటే ముందు సదరం సర్టిఫికెట్ పొందిన వారిఆన్లైన్ ప్రింట్ తీసుకునే అవకాశం లేదు.2015 కంటే ముందు ఇచ్చిన సదరం సర్టిఫికెట్లు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన ఆమె ప్రకారం వికలాంగులకు ఉచిత బస్పాస్ సౌకర్యం కల్పించాలి . వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులగుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. ప్రతి నెల 5వ తారీఖు లోపు పెన్షన్ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటీన్లలో వికలాంగులకు 5 శాతం కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ కోసం లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలి. పైన పేర్కొన్న అంశాలను తక్షణమే పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎన్ పి ఆర్ డి జిల్లా కమిటీ అధ్యక్షుడు గ్రామ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అలాగే నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎన్ పి ఆర్ డి అధ్యక్షుడు జె. దశరథ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్ మొగులయ్య, కార్యదర్శి వి. నర్సింలు, సభ్యులు వి.భీమమ్మా, ఎన్. వెంకటమ్మ, వి. చిన్నయ్య, బాల్లమ్మ, వి. అంజమ్మ ,భీమయ్య సాయిరెడ్డి, బాబాయ్య తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి కేంద్ర కారాగారంలో పునశ్చరణ కార్యక్రమం విజయవంతంగా ముగింపు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 21): చర్లపల్లి కేంద్ర కారాగారంలో గురువారం రోజు పునశ్చరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జైళ్ల శాఖ ఉప ప్రాంత అధికారి డాక్టర్: డి. శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి, జైళ్ల శాఖ గత సంవత్సర కాలంలో సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి, ఖైదీల సంక్షేమం, వసతుల కల్పన మరియు తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ అభివృద్ధి గురించి మాట్లాడారు. తెలంగాణ జైళ్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ ఎన్. మురళి బాబు, రానున్న సంవత్సరంలో జైళ్ల శాఖ అభివృద్ధి ప్రణాళికలు, ఖైదీల సంక్షేమానికి తీసుకోబోయే చర్యలపై వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందిని ఆరు గ్రూపులుగా విభజించి, వారి సూచనలను సేకరించి, రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులతో చర్చించి, నిర్ణయాలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ జనరల్ ప్రకటించారు. కార్యక్రమంలో జి. సమ్మయ్య, సూపరింటెండెంట్, అగ్రికల్చర్ కాలనీ, చర్లపల్లి,జి. రామచంద్రం, సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, చర్లపల్లి, డిప్యూటీ సూపరింటెండెంట్లు, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జైళ్ల శాఖలో అభివృద్ధి, ఖైదీల సంక్షేమం, మరియు సిబ్బంది సూచనలపై చర్చించి, దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా ముగిసింది.

# పోలేపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



బోంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): బొంరాస్ పేట్ దుద్యాల్ మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో గురువారం నాడు పిఎస్ఎస్ చైర్మన్ జయకృష్ణ గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డితో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల పండించిన వడ్లను ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని, దళారులను నమ్మి పంటను అమ్మడంతో నష్టపోతా రని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే పంట నమ్ముకోవాలని సూచించారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు చేసే నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు ఎప్పటికప్పుడు వారి ఖాతాలో జమ చేయాలని గని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ సమస్య రాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, మికు ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు, అనంతరం పోలేపల్లి గ్రామంలోని ఎల్లమ్మ గుడికి వెళ్లి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరమణ గౌడ్ వెంకటరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సుల ఫీజు షెడ్యూల్ విడుదల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులైన డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్ మరియు హయ్యర్ గ్రేడ్ పరీక్షలు వచ్చే ఏడాది జనవరి 2025లో నిర్వహించబడనున్నాయి. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత ఫీజులు చెల్లించాలని జిల్లా విద్యా శాఖాధికారిణి ఐ. విజయ కుమారి తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని, డౌన్‌లోడ్ చేసుకున్న ఫారమ్‌లను మల్కాజిగిరి మండల విద్యా శాఖాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల (బి) ప్రాంగణంలో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమర్పించవచ్చు. ఫీజు వివరాలు డ్రాయింగ్ లోయర్: 100, డ్రాయింగ్ హయ్యర్:150, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్: 150, టైలరింగ్, ఎంబ్రాయిడరీ హయ్యర్: 200. ఫీజు చెల్లింపుకు చివరి తేదీలు డిసెంబర్ 3: ఎలాంటి అపరాధ రుసుం లేకుండా, డిసెంబర్ 10: రూ. 50 అపరాధ రుసుంతో, డిసెంబర్ 17: రూ. 75 అపరాధ రుసుంతో విధిగా ఫీజులు చెల్లించి, పరీక్షల కోసం దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని విద్యా శాఖ సూచించింది.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైంది

- ప్రధానోపాధ్యాయుడు హన్మంతు నాయక్
- అంతారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 21): సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైందని ఎక్కడికి వెళ్లిన ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు హన్మంతు నాయక్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతరం ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమకు అప్పగించిన తరగతి గదులను చక్కగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం భూదేవి, వెంకటయ్య, లావణ్య, కవిత, శ్రావణి, రోహిన్ కుమార్, వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- ఎంపీడీవో రామకృష్ణ నాయక్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 21): ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విఎస్ ఎంటర్ప్రైజేస్ ఆద్వర్యంలో ప్లాస్టిక్ నిషేదం పర్యావరణ పరిరక్షణకు పాటించాల్సిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం భూమిలో కరిగిపోయే బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్ బ్యాగులు, కవర్లు రావడం జరిగిందని వీటివల్ల ప్రకృతికి ఎలాంటి ఇబ్బందిలేకపోగా ఎరువుగా భూమికి ఉపయోగకరంగా మారుతుందన్నారు. కావున ప్రస్తుతం నూతనంగా అందుబాటులోకి వచ్చిన బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, విఎస్ ఎంటర్ప్రైజేస్ నిర్వాహకులు భరత్, ఉత్తర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల హద్దులు చేయడానికి డీజీపీఎస్‌తో సర్వే : తహసిల్దార్ మురళీధర్




భూముల సర్వే హద్దులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

కుల్కచర్ల మేజర్ న్యూస్( నవంబర్21) ప్రభుత్వ భూముల రక్షణ కోసం రైతులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండాఅల్మాస్ ఖాన్ పెట్ గ్రామంలో డీజీపీఎస్‌తో సర్వే నిర్వహిస్తున్నామని తహసిల్దార్ మురళీధర్ అన్నారు.మండల పరిధిలోని అల్మాస్ ఖాన్ పేట గ్రామంలో రైతుల్లో నెలకొన్న భూమిల సమస్యలను పరిష్కరించేందుకే జిపిఎస్ విధానంతో సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. భూముల సర్వే తో రైతుల నెలకొన్న భూమి హద్దుల సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ల్యాండ్ సర్వే సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది రైతుల తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ దేవాలయ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం

**– నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): మైసిగండి మైసమ్మ దేవాలయ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. శ్రీశైలం– హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన ఉన్న మైసమ్మ , శివాలయ, రామాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకె ళ్ళనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు మైసమ్మ దేవతను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మల్లు రవి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో సత్కరించి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మొక్కలను కాపాడి సమస్యలను పరిష్కరించాలి..






మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 21)ః మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్‌గౌడ్, మాల్యాద్రినాయుడు, అందె లక్ష్మణ్‌రావు ఆద్వర్యంలో తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల డ బ్బుతో హరితహారం కింద ఏర్పాటు చేసిన మొక్కలను నీటిని పోయకుండా వాటిని కాపాడకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇష్టానుసారంగా కరెంటుపోల్స్, చెట్లకు కేబుల్ వైర్లు వేసి ప్రయానికులకు, వాహన దారులకు ఆటంకాలు కలిగిస్తున్నారని, వీటిని సక్రమమైన మార్గంలో ఉండాలని కోరుతూ పలువురు మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ను కలిసి సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్‌కుమార్, ముత్తంగి లక్ష్మయ్య, ఉపేంద్రనాద్‌రెడ్డి, యాలల కిరణ్, షేక్ ఆరిఫ్, జైరాం, బోడ్డు శ్రీధర్, బాను తదితరులు పాల్గొన్నారు.

## నమః డిజిటల్ ఛానల్ లాంచ్...

సోమాజిగూడ /మేజర్ న్యూస్ :హిందూ ధర్మము, హిందూ ఆలయాల విశిష్టతలను తెలియ జేసేందుకు శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుడు, వ్యాపారవేత మణిదీప్ నూతనంగా ఏర్పాటుచేసిన నమః డిజిటల్ ఛానల్ లాంచ్ అయింది. సోమాజి గుడాలని ఓ రెస్టారెంట్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి హాజరై లోగోను, చానల్ ను ఆవిష్కరించారు. భారతీయ సంస్కృఎతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తీసుకు వెళ్లేందుకు సామాజిక మాధ్యమా మరింత కృఎషి చేయాలని అన్నారు. కేవలం భక్తి పరవశం అందించడం లక్ష్యంగా ఛానల్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి, వెళ్లాల రామ్మోహన్, కాంగ్రెస్ నాయకుడు చిన్న శ్రీశైలం యాదవ్, కాచం సత్యనారాయణ పాల్గొన్నారు.

## త్వరలోనే హైదర్‌షాకోట్ ఎర్రకుంటకు నూతన వైభవం

**– బీజేఎంసీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ఎర్రకుంటకు నూతన వైభవాన్ని సంతరించుకోనుందని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్పోరేషన్ ప్రజలు సేద తీరేందుకు, ఆహ్లదకర వాతావరణంలో వాకింగ్ చేసేందుకు వాకింగ్ ట్రాక్‌లు, పార్కును హైదర్‌షాకోట్ ఎర్రకుంటను సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ స్థానిక కార్పొరేటర్ షాపురం పుష్ప శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎర్రకుంట సుందరీకరణ పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హైదర్ షాకోట ఎర్రకుంట కట్టపై నిర్వహిస్తున్న సుందరీకరణ పనుల్లో నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఎర్రకుంట కట్టపై సుమారు రూ.3 కోట్లతో పనులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్థానికంగా ప్రజలు ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రశాంతమైన వాతావరణంలో ఎర్రకుంటలోని నీటిని చూస్తూ వాకింగ్ చేసే విధంగా వాకింగ్‌ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీంతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం సేద తీరడానికి ఆహ్లదకరమైన పార్కును పూల మొక్కలను, విద్యుత్ దీపాలను ఏర్పాటుచేస్తున్నామని వెల్లడించారు. మరికొన్ని రోజుల్లో ఈ వాకింగ్ ట్రాక్ అందుబాటులోకి రానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు షాపురం టింకురెడ్డి, స్థానికులు విశ్వనాథ్ పాల్గొన్నారు.

## నార్సింగిలో మారియో క్లైయిర్ సెలూన్

**– ప్రారంభోత్సవంలో బిగ్ బాస్ సెలబ్రిటీలు అశ్విని, సౌమ్య జాను, బేబక్క సందడి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 21) : ప్రఖ్యాత మెన్, వుమెన్ సెలూన్ మారియో క్లైయిర్ సెలూన్ నార్సింగిలో ప్రారంభమైంది. ఈ సెలూన్ ప్రారంభోత్సవంలో పలువురు బిగ్‌బాస్ సెలబ్రిటీలు అశ్విని, సౌమ్య జాను, బేబక్క అతిథులుగా పాల్గొని సందడి చేశారు. ఆధునిక ఫ్యాషన్, అందానికి ఫ్రెంచ్ స్టైల్ ను మోడల్‌గా చెబుతుంటారు. అలాంటి ఫ్రెంచ్ బ్యూటీని నగరవాసులు కూడా మారియో క్లైయిర్ ద్వారా పొందవచ్చిన నిర్వాహకులు స్వర్ణ తెలిపారు. నార్సింగి మారియో క్లైయిర్ సెలూన్‌లో క్రియేటివ్ హెయిర్ మేకోవర్, బ్రైడల్ ప్యాకజెస్, గ్లోబల్ కలర్, వ్యాక్సింగ్, స్మూతింగ్, కెరాటిన్, మేకప్, బ్యూటి అండ్ స్కిన్ సర్వీసెస్ మెన్ అండ్ వుమెన్ కు అందిస్తామని ఆమె వెల్లడించారు. నార్సింగి స్థానికులు మరింత అందంగా కనిపించేందుకు, వారి ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు మారియో క్లైయిర్ సెలూన్‌లో ఎన్నో బెస్ట్ బ్యూటీ ప్యాకేజెస్ ఉన్నాయని నిర్వాహకులు స్వర్ణ తెలిపారు.

## స్పోర్ట్స్ కార్యక్రమానికి ఆహ్వానం..



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 21)ః మణికొండ మున్సిపల్లోని అల్కాపూర్ కాలనీలో ఎమ్‌జి పార్కులో జరుగుతున్న మానసిక వికలాంగుల పిల్లల స్పోర్ట్స్ డే కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నామని కోచ్ వినోద్ తెలుపుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ని ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామక్రిష్ణారెడ్డితో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల్లో మహిళలు చేరాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో మహిళా సంఘం సభ్యులు గురువారం ఇంటింటికి తిరిగి మహిళా సంఘాల్లో చేరాలని బొట్టు పెట్టి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళా సంఘాలలో పెద్ద ఎత్తున్న మహిళలు చేరాలన్నారు. మహిళా సంఘాల్లో చేరడంతో ఎన్నో ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని, బీమా సధుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు మహిళా సంఘాల్లో చేరి రుణాలు పొందవచ్చాన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు కొండాపురం లక్ష్మి, వీవో అస్రా బేగం, మహిళా సంఘం సభ్యులు రజీయాబేగం తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**సామాజిక ప్రచార కార్యకర్త రామకృష్ణ**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 21): పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని డబ్యూఓడబ్యూ ప్రచార కార్యకర్త రామకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మనం రోజు నిత్య జీవితంలో ఏదో విధంగా పర్యావరణానికి హని కలిగిస్తున్నామని, ప్లాస్టిక్ కవర్స్, చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ పడివే యడం వలన పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కరగకుండా అలానే ఉండి భూమి వేడి ఎక్కడంతో అకాల వర్షాలు, భూకంపాలు సంభవిస్తున్నాయని వివరించారు. డబ్యూఓడబ్యూ సంస్థ ఇంటి వద్ద ఉన్న పాత నోటు పుస్తకాలు,ప్లాస్టిక్ పేపర్లు, వ్యర్థమైన పదార్థాలు తీసుకుని రీసైక్లింగ్‌తో కొత్తవాటిని తయారు చేయడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఇండ్లలో ఉన్న పాత నోటు పుస్తకాలు,ప్లాస్టిక్ వస్తువులను ఇస్తే, వాటికి బదులుగా మీకు కావల్సిన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ వంటి వస్తువులను అందిస్తామని తెలిపారు. దీని ద్వారా వ్యర్థమైన పనికిరాని వస్తువులను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పర్యవరణాన్ని కాపాడినవారవుతామని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ, వెంకటేశం, గ్లోరీ, కరుణాకర్, ఎండి అబ్దుల్లా, డాక్టర్.ఎండి బషీర్ సర్వర్, హసనోద్దిన్, శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం విక్రయించి అధిక ధరను పొందాలి

- సర్కిల్ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం.మాధవరెడ్డి
- కందుకూరులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు
- సన్నరకం ధాన్యం ఏ గ్రేడ్ **2320** బోనస్‌తో **2820** రూపాయలు



కందుకూరు, మేజర్ న్యూస్ ( నవంబర్ 21): రైతులు వరి ధాన్యాన్ని విక్ర యించి అధిక మద్దతు ధరను పొం దాలని శం షాబాద్ సర్కిల్ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం.మాధవరెడ్డి తెలి పారు. కందుకూరు మండలంలో పీఏసీఎస్ ద్వారా కొనుగోలు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మానటరింగ్ అధికారి యు.రమేష్‌తో కలిసి సందర్శించి వరి ధాన్యం కొనుగోలు నాణ్యత ప్రమాణాల కనుగుణంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. సన్నరకం 'ఏ' గ్రేడ్ క్వింటాలుకి 2320 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందించే 500 బోనస్‌తో 2820 రూపాయలు. సాధారణ రకం క్వింటాలుకు 2300 రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. సంఘం ద్వారా మండలంలోని 9 మంది రైతులు 580 బస్తాల వరిధాన్యం కొనుగోలు చేసిందని కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి తెలిపారు.అన్ని నాణ్యత ప్రమాణాలతో రైతులు వారు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకరావలని సూచించారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి


### బొంరాస్ పేట్ మాజీ వైస్ ఎంపీపీ దేశ నాయక్



పరిగి మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః పరిగి పట్టణంలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి గృహప్రవేశం వేడుకలో పాల్గొన్నాడు. తిరుపతిరెడ్డి రామ్మోహన్ రెడ్డి లను మేళా తాళాలు, సన్నాయి వాయిద్యాలతో ఘనంగా ఆహ్వానం పలికి, వారిద్దరికీ శాలువా పూలమాలలతో సత్కరించారు. అనంతరం, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేసి పూజలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం కార్యకర్తలతో కలిసి ఇంటిలో కలియ తిరిగి పరిశీలించారు. తదనం తరం తదనంతరం వారి కుటుంబ సభ్యులు, బంధువులు, కార్యకర్తలతో, ఫోటో లు దిగి కార్యకర్తలను ఆనందోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల య చైర్మన్ రాజేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జ్యోతి రెడ్డి పి ఎస్ ఎస్ చైర్మన్ జయకృష్ణ, మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరమణ



గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, శాలివాహన మండల అధ్యక్షుడు కిష్టప్ప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బ్యాటరీ రాములు, బాలరాజు గౌడ్, రవి గౌడ్, కాశప్ప, ఆర్టీసీ యూనియన్ ప్రెసిడెంట్ ముదిరాజ్ హనుమంతు, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టంపై

## ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- సమాచార హక్కు రక్షణ చట్టం-2005

### దోమ మండల వైస్ ప్రెసిడెంట్ ఎల్‌పి నర్సిములు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః సమాచార హక్కు చట్టాలపై అవగాహన ఉండాలని దోమ మండల సమాచార హక్కు రక్షణ చట్టం ఉపాధ్యక్షులు ఎల్ పి నర్సిములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, దరఖాస్తు విధానం గురించి తెలియజేశారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే కి హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 2 జె(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డ్ తనిఖీ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తుదారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట 2 ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారికలు సాధ్యమవుతుందన్నారు.

# జంగమ సమాజ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర జంగమ సమాజ కార్యాదర్శి మఠం రాజశేఖర్




చౌడాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఆధ్వర్యములో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన బహిరంగ విచారణలో తెలంగాణ రాష్ట్ర జంగమ సమాజం కార్యాదర్శి మఠం రాజశేఖర్ మాట్లాడుతూ... బీసీలలో అత్యంత వెనుకబడిన కులాలలో మా జంగమ కులం ఒకటి మేము శాఖాహారులం కనుక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ప్రత్యేక సామాజిక భవనం,సామాజిక ఆర్థిక రాజకీయలలో ఎంతో వెనకబడి ఉన్నాము కనుక 100 కోట్లతో జంగమ కార్పొరేషన్ ఏర్పటూ చేసి పురోహితులము కనుక శివాలయాలలో అర్చకత్వము ఇవ్వాలని పౌరోహిత్యము మా వృత్తి కావున వేద విద్య కోసం వీరశైవ ఆగమ గురుకులాలు ఏర్పాటు చేసి రాజకీయంగా కూడా అత్యంత వెనుకబడి ఉన్నాము కనుక దేవాదాయ ధర్మాదాయ శాఖా దేవాలయములలో ట్రస్ట్ బోర్డు మెంబర్లుగా మరియు కార్పొరేషన్ చైర్మన్ లుగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలి. అదేవిధంగా మా విద్యార్థులకు విదేశీ విద్యా పథకం ప్రత్యేకముగా ఏర్పటు చేయాలి ఈ నాటికి సమాజములో అత్యున్నత వర్గాల ద్వారా వివక్ష గురి అవుతున్నాము అని ప్రత్యేక చట్టము తీసుకోరావాలని ప్రత్యేక రుద్ర భూమి కావాలి అని వారి వాదనను బలముగా వినిపించి కార్పొరేషన్ వారు పాయింట్స్ వారిగా రుణాలు అందించాలని, ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి పై డిమాండ్స్ అన్ని నెరవేర్చాలని వినతి పత్రం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలి

### ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 21): ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య అన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తా, దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ డీ నుంచి ఏ లోకి మార్చుతామని హామీ ఇచ్చి విస్మరించిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా ముదిరాజ్‌లకు జనాభా ప్రాతిపాదికన రాజకీయ, విద్య, ఉపాధి, మంత్రివర్గం, కార్పోరేషన్‌లు, ఉద్యోగాల్లో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ముదిరాజ్ సోదరులు ఐక్యమత్యంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జీ.సాయప్ప, భీంశప్ప, కిష్టయ్య, అంబయ్య, సాయిలు, మల్కప్ప, నారాయణ, అంజమ్మ పాల్గొన్నారు.

# ముదిరాజుల సంక్షేమం కోసం

## ప్రభుత్వ ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలి

- కరకపట్ల రాము ముదిరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉమ్మడి శామీర్పేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో కరకపట్ల రాము ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించి, ఆయన మాట్లాడుతూ... ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ముదిరాజులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నందున, వీరిని ప్రత్యేక కేటగిరిలో చేర్చాల్సిన అవసరాన్ని ఆవశ్యకంగా పేర్కొన్నారు. ఈ వేడుకలో ఉప్పరపల్లి మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి మైనబోయిన శంకరయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు కట్టెల రవీందర్ ముదిరాజ్, వల్లపు రామచందర్ ముదిరాజ్, మత్స్య కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ కుంట రమేష్ ముదిరాజ్, వల్లపు రాజు ముదిరాజ్, కట్టెల బాలకృష్ణ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, శీను ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై

## ప్రజలకు కళాయాత్ర ద్వారా అవగాహన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024" కార్యక్రమంలో భాగంగా, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల రెండు బృందాలు "ప్రజా పాలన కళాయాత్ర" చేపట్టారు. ఈ యాత్రలో భాగంగా గురువారం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్ పల్లి పరిసర ప్రాంతాలు మరియు దమ్మాయి గూడ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాయిపల్లి, యాద్గార్ పల్లి, ధర్మారం గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రజలలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, ఇతర గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ కళాయాత్ర ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.



# ఘనంగా చెక్‌ముకి సంబరాలు



బొంరాస్‌పేట్, నవంబరు 21 (మేజర్ న్యూస్):

బొంరాస్‌పేట్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గురువారం చెక్‌ముకి సంబరాలను ఘనంగా నిర్వహించారు. చెక్‌ముకి పోటీల్లో చౌదర్‌పల్లి, రేగడిమైలారం, బొట్లవని తండా గిరిజన పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. బొంరాస్‌పేట్ జడ్పీహెచ్‌ఎస్ ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థులు అభ్యాస్, కీర్తన, సుహాసిని, సమీనా, లక్ష్మీబాయి, పల్లవి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హరిలాల్, ఉపాధ్యాయులు ప్రశాంత్‌కుమార్, అనిల్‌కుమార్, చంద్రశేఖర్, భవానీ, విక్రంసింగ్, సుభాష్, నాగరాజు, ఏజాజ్, హైమద్, కాశయ్య, రామకృష్ణ, మహేందర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# పోలీసు అకాడమీలో కానిస్టేబుళ్లకు పీవోపీ కార్యక్రమం

● పాల్గొన్న రాష్ట్ర డీజీపీ జితేందర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 21): సమాజం పట్ల బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ ఓ పోలీసే అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే సమాజంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుళ్ల తొమ్మిది నెలల శిక్షణ పూర్తి కావడంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో కానిస్టేబుళ్లకు నాల్గవ పాసింగ్ ఔట్ పరేడ్‌ను గురువారం నిర్వహించారు. ఏఆర్, సివిల్, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీ అండ్ పీటీవో విభాగాలకు చెందిన 8047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుళ్ల శిక్షణ విజయవంతమైనట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 21, 2024 లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుళ్లు శిక్షణ మొదలైంది. తెలంగాణలో మొత్తం 19 ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో కానిస్టేబుళ్లు శిక్షణ తీసుకున్నారు. మొత్తం కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ ఇచ్చారు. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్డీపీఎస్ యాక్టుపి, క్రైం, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై శిక్షణ ఇచ్చారు. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్డీపీఎస్ యాక్ట్, క్రైం, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో గ్రాడ్యుయేషన్ 5470, పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 కానిస్టేబుల్స్ చదివారు. ఇందులో టెక్నికల్ 1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. అందులో భాగంగా గురువారం పీవోపీని నిర్వహించారు. తెలంగాణ పౌరుల సేవలో 8047 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీసులు తమకు వచ్చిన ఒత్తిడిని తట్టుకొని సమాజంలో అసాంఘిక శక్తులను ఏరిపారేయాలని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసు సమాజం పట్ల బాధ్యతతో పని చేయాలని, అప్పుడే పోలీసు వృత్తికి న్యాయం చేసిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పీవోపీ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# బీసీ స్మశాన వాటికను సందర్శించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● బీసీ స్మశానవాటికలో సమస్యలను వివరించిన బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

● స్మశాన వాటిక అభివృద్ధి కొరకై హామీ ఇచ్చిన ఎమ్మెల్యే



స్మశాన వాటికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

తాండూరు మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః తాండూర్ పట్టణంలోని బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేస్తానని తాండూర్ నియోజవర్గ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి విజ్ఞప్తి మేరకు పోలీస్ స్టేషన్ వెనకాలలో బీసీ స్మశాన వాటికను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ బీసీ స్మశానవాటికల్లో నెలకొన్న సమస్యలను పరిస్థితిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వివరించారు. గత పది సంవత్సరాల నుండి బీసీ స్మశాన వాటిక అభివృద్ధికై అనేకమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న స్పందన లేదని అదేవిధంగా స్మశానవాటికల్లో పిచ్చి మొక్కలు ముళ్లపదలు అడ్డదిడ్డంగా పెరగడంతో తమ ఆప్తుల్ని కోల్పోయి ఇక్కడికి వచ్చే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్పెషల్ డ్రైవ్ పేరుతో స్మశాన వాటికని క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాలని నీటి వ్యవస్థ ఏర్పాటు చేయాలని పూర్తి కాంపౌండ్ వాల్ నిర్మించి గేటును ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. వీటన్నిటికీ ఎంత ఖర్చవుతుందని ఒక ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు కరణం పురుషోత్తం, డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మాజీ డీపీసీ పట్లోళ్ల నర్సింలు, కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, మిస్కన్ శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి సంతోష్ కుమార్, భాస్కర్ రెడ్డి, చెంగోల్ రాము, బీసీ సంఘం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# పిట్టల శశిధర్ సేవలు మరవలేనివి

● ఎంపీ ఈటల రాజేందర్



ఫీర్జాదిగుడా, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిజెపి 485వ, బూత్ అధ్యక్షుడు పిట్టల శశిధర్ పార్థివదేహానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, శశిధర్ గారి సేవలు మరవలేనివి. ప్రజల సంక్షేమం కోసం వారు ఎల్లప్పుడూ కృషి చేశారు. వారి మరణం సమాజానికి తీరని లోటు, అని అన్నారు.ఏనుగు సుదర్శన్ రెడ్డి కూడా శశిధర్ గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి సేవలను గుర్తు చేశారు.

# ఐజీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న కరాటే మాస్టర్ కరీం

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 21): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు శిక్షణ కేంద్రంలో కొడంగల్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ ఖాజకరీముద్దీన్ ప్రశాంస పత్రం అందుకున్నారు. 9 నెలలుగా ఏఆర్, బెటాలియన్స్‌కు చెందిన 272 మంది కానిస్టేబుల్స్‌కు కరాటే మాస్టర్ ఖాజకరీముద్దీన్ కరాటే శిక్షణ ఇచ్చారు. గురువారం శిక్షణ పూర్తి కావడంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్టీజోన్ ఐజీ సత్యనారాయణ హాజరై కరీముద్దీన్‌కు ప్రశాంస పత్రం అందించి అభినందించారు.



ఐజీ చేతుల మీదుగా ప్రశాంస పత్రం అందుకుంటున్న కరాటే మాస్టర్ కరీం

# భూమికి భూమి కేటాయించాలి

● అగర్‌మియా గూడలో అధికారులకు వినతిపత్రం అందించిన రైతులు

● పరిహారం అందించే వరకు భూసేకరణ నిలిపివేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 21): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సీటీ/పోర్ట్ సిటీ వరకు రోడ్డుకు నిర్మాణానికి భూ సర్వే కోసం రైతుల నుండి నిరసనలు వ్యక్తం అవుతున్నారు. మండలంలో గత నాలుగు రోజుల నుండి పోలీసు బందోబస్తు మధ్య సర్వే చేస్తున్నారు. భూమికి భూమికి ఇచ్చే వరకు సర్వే చేపట్టవద్దని రైతులు అధికారులకు వినతిపత్రం అందించారు. గురువారం మండలంలోని అగర్‌మియాగూడలో పోలీసు బందోబస్తు మధ్య సర్వేకు వచ్చి అధికారులకు రైతులు విన్నవిస్తూ పరిహారం ఇచ్చే వరకు సర్వే నిర్వహించవద్దన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా నమ్ముకున్న భూములను రోడ్డుకోసం తీసుకుంటే మా బ్రతుకులు ఎలా అని నిలదీశారు. రైతులకు సమాచారం అందించకుండానే సర్వే ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. పోలీసుల బందోబస్తు మధ్య రైతులను సముదాయిస్తునే అధికారులు సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఇబ్రాహింప ట్నం ఆర్డీవో అనంత్‌రెడ్డి, మహేశ్వరం ఏసీసీ లక్ష్మీకాంత రెడ్డి, తాహసీల్దార్ గోపాల్, సీఐలు కె.సీతారాం, వెంకటేశ్వర్లు, రైతులు సుధాకర్‌రెడ్డి, లిక్కి జంగారెడ్డి, శ్రీకాంత్, డిల్లీ గణేష్, రేవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన జితేందర్




మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 21)ః మనికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్ వాసులు మరియు ఇతర కాలనీవాసులు దొమల బెడదను తగ్గిచాలని కొరడంతో సమస్యకు పరిష్కారంగా ఇబ్రహింబాగ్ చెరువు పెద్ద చెరువులో జిహెచ్ఎమ్‌సి మరియు మున్సిపల్ సహకారంతో జరుగుతున్న గుర్రెపుడెక్క తీసివేత పనులను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్ మెరుగు పనులను పరిశీలించారు. అదే విధంగా నెక్నాంపూర్ చురువులో జరుగుతున్న ఎఫ్‌టిఎల్ డిమార్కెషన్ మరియు ఫెన్సింగ్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు అభినందనలు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కొరారు. ఈ కార్యాక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు కిరన్‌కుమార్, కౌన్సిలర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య

## అందించేవిధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలి - చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



పాఠశాల విద్యార్థుల నుండి సమస్యలను, బోధన విధానాన్ని అడిగి తెలుసుకుంటున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 21) : విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన మెరుగైన విద్యను అందించేవిధంగా ఉపాధ్యయులు కృషిచేయాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి చౌదరిగూలోని ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి సమస్యలు, బోధన విధానాన్ని విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని వంట గదిని, మరుగుదొడ్లను, అంగన్‌వాడి కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల భవితను నిర్ణయించేది తరగతి గదులేనని, నాణ్యమైన విద్యను అందించి ఉన్నతలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. పాఠశాలలో ఏవైన సమస్యలు ఉంటే మున్సిపాలిటీ దృష్టికి తీసుకవస్తే సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలల అభ్యుతనికి మున్సిపాలిటీ నుండి పూర్తి సహకారం ఎల్లప్పుడు ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాంబమూర్తి, ఉపాధ్యాయులు, అంగన్ వాడి సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంగన్ వాడి కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.



విద్యార్థుల మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# చెక్‌ముకి సైన్స్ సంబరాలు



పోటీ పరీక్షలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఎండీ.మక్సూద్ అలీ

కొడంగల్, నవంబరు 21 (మేజర్ న్యూస్): జన విజ్ఞాన వేదిక తెలంగాణ- చెక్‌ముకి సైన్స్ సంబరాల్లో భాగంగా కొడంగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి పోటీ పరీక్షలు నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని అన్నీ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారు. పోటీ పరీక్షలో స్థానిక కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు అబ్దుల్ బాసిత్, అరుణ్‌కుమార్, సుమ్మయ్య ఫాతిమా జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎండీ.మక్సూద్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 21): కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని మోత్కుల బండ తండా బీటీ రోడ్డు పనులకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, తండాల్లో అన్నీ విధాలుగా అభివృద్ధి జరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, సీనియర్ నాయకులు భీమ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, వెంకటప్ప, శేఖర్, భీమ్‌రెడ్డి, శాంతరాం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, సామ్యానాయక్, టక్రియా నాయక్, నర్స్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట



డ్వాక్రా భవనం అదనపు అంతస్తు నిర్మాణా పనులను ప్రారంభించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

## చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 21) : మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్ద పీటవేస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సి పాలిటీ 7వ వార్డు పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో మున్సిపాలిటీ సాధారణ నిధులు దాదాపు రూ.15లక్షలతో డ్వాక్రా భవనం అదనపు అంతస్తు నిర్మాణా పనులను గురువారం స్థానిక కౌన్సిలర్ ఆకిటి శైలజ బాల్‌రెడ్డితో కలసి కొబ్బరి కాయకొట్టి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని అని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు అంజనేయులు, రమేష్, కొమ్ముల ప్రశాంత్,



నారాయణ, తుకారం, రేణుక, జానకి, పద్మ, పరిమిళ, నవనీత, మణేమ్మ, డ్వాక్రా సంఘం సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైంది

- ప్రధానోపాధ్యాయుడు హన్మంతు నాయక్
- అంతారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో చిన్నారులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైందని ఎక్కడికి వెళ్లిన ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు హన్మంతు నాయక్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతరం ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమకు అప్పగించిన తరగతి గదులను చక్కగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం భూదేవి, వెంకటయ్య, లావణ్య, కవిత, శ్రావణి, రోహిన్ కుమార్, వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్రో రైల్ ఉత్తర విస్తరణపై బీజేపీ విమర్శలు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః మెట్రో రైలును ఉత్తర దిశగా విస్తరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ మేడ్చల్-మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి విమర్శించారు. గురువారం మేడ్చల్ జిల్లా లోని తూంకుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెండో దశ మెట్రో విస్తరణలో ఉత్తర ప్రాంతాలను విస్మరించడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. మెట్రో రైలును 6 కారిడార్లుగా విస్తరించేందుకు రూ.24,269 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ ఉత్తర ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఉత్తర హైదరాబాద్‌లో విద్యాసంస్థలు, పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, ఆ ప్రాంతంలో వేలాది ప్రజలు జీవనోపాధి కోసం నివసిస్తున్నారని తెలిపారు. ఉత్తర విస్తరణపై డిమాండ్లు: బాలానగర్ నుంచి షాపూర్ నగర్, సూరరం మీదుగా గండి మైసమ్మ వరకు, జూబ్లీ బస్టాండ్ నుంచి బోయిన్‌పల్లి, సుచిత్ర, కోంపల్లి మీదుగా మేడ్చల్ వరకు, జూబ్లీ బస్టాండ్ నుంచి అల్వాల్, తూంకుంట వరకు, తార్నక నుంచి ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు మీదుగా నాగారం, కీసర వరకు, ఉప్పల్ నుంచి నారాపల్లి, ఘట్ కేసర్ మీదుగా యాదగిరిగుట్ట వరకు మెట్రోను విస్తరించాలని డాక్టర్ ఎస్. మల్లారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అర్బన్, రూరల్ ప్రధాన కార్యదర్శులు డి. విఘ్నేశ్వర్, డి. గిరివర్ధన్ రెడ్డి, సీనియర్ బీజేపీ నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించేందుకు చెకుముకి పరీక్షలు

## - మండల విద్యాధికారి పాండు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 21):విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించడానికి చెకుముకి సైన్స్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఆమనగల్లు మండల విద్యాధికారి పాండు అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఇంగ్లీష్ మీడియం నుంచి అరబిందో హైస్కూల్ విద్యార్థులు, తెలుగు మీడియం నుంచి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఎంఇఓ పాండు చేతులమీదుగా అందజేశారు. అదే విధంగా మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 28న జిల్లాస్థాయి చెకుముకి పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాండు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్తులో పోటీ పరీక్షలపై భయం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయులు కృష్ణయ్య, శ్రీధర్, అశోక్ రెడ్డి, బాలనాగయ్య, సాల్మన్ రాజ్, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం

**- చౌదరిగూడ మండలంలో సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి - సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కక్కునూరు వెంకటేష్ గుప్త, కమ్మరి భూపాల్ చారి**



జిల్లేడ్ చౌదరిగూడెం, నవంబరు 21 (మేజర్ న్యూస్):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలపించి సత్తా చాటలని అందుకోసం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో అధిక సంఖ్యలో సభ్యులను చేర్పించి పార్టీని పటిష్టం చేయాలని బిజెపి అధికార ప్రతినిధి కక్కునూరు వంకటేష్ గుప్త, జిల్లా నాయకులు కమ్మరి భూపాల చారిలు పేర్కొన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బోయ కుమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిజెపిని బలోపేతం చేయాలనీ స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో గెలిచి మండలంలో సత్తా చాటాలని అన్నారు. ఇప్పటి వరకు మండలంలో అత్యధికంగా క్రియాశీల సభ్యత్వం చేయడం జరిగిందని ఎందుకు మండల కమిటీకని అభినందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి ప్రజలను పార్టీ వైపు మల్లించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాయిరాం పటేల్, గొల్లరాజు, మ్యాన గళ్ళ రాజు, హరీశ్, శ్రీశైలం, భీమయ్య, వెంకటేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరి ఐక్యతా ఫౌండేషన్ కంటివైద్య శిబిరం

**★శిబిరంలో 640మందికి పైగా కంటి పరీక్షలు, 290మందికి ఉచితంగా అద్దాల పంపిణీ**

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్‌లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 19న ప్రారంభమైన ఉచిత మెగా కంటివైద్య శిబిరం గురువారం మూడవరోజుకు చేరింది. ఈ శిబిరానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ సందర్భంగా దక్షిణ భారతదేశంలో ఖ్యాతి గాంచిన శంకరా నేత్రాలయ వైద్యబృందం ఆధ్వర్యంలో మూడోరోజు 640మందికి కంటిపరీక్షలు నిర్వహించగా వారిలో దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించిన 290మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు అదేవిధంగా 36 మందికి శుక్లాలకు సంబంధించిన ఆపరేషన్ అవసరమున్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ వాలింటీర్లు రచ్చ శ్రీరాములు, నరేందర్‌గౌడ్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొండల్ రెడ్డి, గొడుగు మల్లయ్య, కొండల్‌యాదవ్, గణేష్, రమేష్ నాయక్, రఘు, మల్లేష్, యాదయ్య, శేఖర్, విజయ్, కాకి శివ, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్, వివిధ మండలాల ప్రజలు, శంకరా నేత్రాలయ వైద్యబృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆకుతోటపల్లి కిసాన్ కాటన్ మిల్లు వద్ద పత్తిరైతుల ఆందోళన

**★మధ్యాహ్నం 12 దాటినా మిల్లు తెరుచుకోకపోవడం పట్ల రైతన్న ఆగ్రహం ★సిసిఐ, మిల్లు యాజమాన్యం కుమ్మక్కై నిబంధనల పేరుతో కోత విదిస్తున్నారని మండిపాటు**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): పత్తిరైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తికొనుగోళ్ళు చేస్తుండగా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గేట్ సమీపంలోని కిసాన్ కాటన్‌మిల్లు యాజమాన్యం మాత్రం ఇష్టారాజ్యం వ్యవహరిస్తున్నట్లు ఆమనగల్లు, మాడ్గుల మండలాలకు చెందిన పలువురు పత్తిరైతులు అసహనం వ్యక్తం చేశారు. సిసిఐ అధికారులు, కిసాన్ కాటన్‌మిల్లు యాజమాన్యం కుమ్మక్కై నిబంధనల పేరుతో అడ్డగోలు కోతలు విధిస్తూ తమను నిలువుదోపిడి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం 12గంటలు దాటినా కిసాన్ కాటన్ మిల్లు తెరుచు కోక పోవడంతో మాడ్గుల-ఆమనగల్లు ప్రధాన రహదారి వెంట కాటన్‌మిల్లు ప్రక్కన ట్రాక్టర్లు, ఇతర వాహనాలలో తెచ్చిన పత్తితో రైతులు మిల్లు గేట్ ముందు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పత్తిరైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ, మిల్లు నిర్వాహకులు కోతలు విధించకుండ పర్యవేక్షించాల్సిన సిసిఐ అధికారులు ఇటువైపు చూసిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెంటనే స్పందించి పత్తిరైతులను నిలువుదోపిడి చేస్తున్న కిసాన్ కాటన్‌మిల్లు యాజమాన్యంపై చర్యలు చేపట్టి రైతులకు మేలు చేసేలా చూడాలని వారు కోరారు.




# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు: కౌన్సిలర్ లక్ష్మీనారాయణ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 21): శ్రీరామ కాలనీలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడు తున్నట్టు జల్ పల్లి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా దోమల నియంత్రణకు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ఆదేశానుసారం మున్సిపల్ సిబ్బంది ఫాగింగ్ ప్రక్రియను ముమ్మరం చేశారు. ఈ మేరకు శ్రీరామ కాలనీ 18వ వార్డులో దోమలు విజృంభిస్తున్న కారణంగా, స్థానికంగా ఉన్న ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు గురువారం దోమల నివారణకు ఫాగింగ్ డ్రైవ్ నిర్వహించినట్టు కౌన్సిలర్ తెలిపారు. ఈ సందర్భంగా రోజుకొక వార్డులో మున్సిపల్ సిబ్బంది ఫాగింగ్ యంత్రాలతో దోమల నివారణకు చర్యలు చేపడుతున్నారు. కుంటలు,చెరువులు దోమల వృద్ధి కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్లు చేపడుతున్నట్టు మున్సిపల్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యాలలో పాల్గొన్న భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 21):మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ కుమార్తె శివాని వెడ్స్ శేషు ముదిరాజ్ వివాహానికి టిపిసిసి మెంబర్, మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పామిడి గోపాల్ రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి, నందిగామ నరసింహ, శివగల్ల యాదయ్య, రఘుపతి, జంగయ్య, యూసఫ్ ఖాదిరి, రాజు నాయక్, చేపంగి ప్రవీణ్, ప్రశాంత్ రెడ్డి, గల్ల శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, శివ, శశికాంత్ రెడ్డి, పజిల్ ఖాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలో పడి పాడి ఆవు మృతి

**- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన**



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 21 ) : షాబాద్ మండలంలోని నరెడ్ల గూడ గ్రామంలో ఇంకుడు గుంత లో పడి పాడి ఆవు మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. నరెడ్ల గూడ గ్రామానికి చెందిన బర్కా మల్లేష్ కు చెందిన పాడి ఆవు పొలం నుండి ఇంటికి వచ్చే దారిలో క్రీడా ప్రాంగణం,నర్సరీ వద్ద తీసిన ఇంకుడు గుంత లో పడి మృతి చెందింది.దీని విలువ సుమారుగా ఒక లక్ష రూపాయలు ఉంటుందని దీని మీదనే ఆధారపడి జీవనం సాగిస్తూ ఉండడంతో కుటుంబమంతా కన్నీటి పర్యంతమైయ్యారు.ప్రభుత్వం ఆదుకోవాలని రైటుతో పాటు గ్రామ ప్రజలు సైతం కోరుతున్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): ఆమనగల్లు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఆర్‌ఎస్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈనెల 23న నిర్వహించనున్న బిఆర్‌ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలో జరుగుతున్న శాంతి, సాంకేతిక విప్లవం ఏమిటి, ప్రజల జీవనోపాధి ఎలా ప్రభావితం చేస్తుంది, 2050లో ప్రజలు ఎలా జీవిస్తారు తదితర అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 23న నిర్వహించనున్న ఆర్‌ఎస్‌పి జన్మదిన వేడుకల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాండు, ఫౌండేషన్ సభ్యులు కొప్పు బాలరాజు, కొప్పు మహేష్, కొప్పు గిరి, గుద్దటి అయోధ్య, గుద్ధటి శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.